
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 01-11- 2026 సంపుటి : 6 సంచిక : 257 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు
- సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, పోలీస్ బందోబస్తుతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై గులాబీ గర్జన



- ఒకే నెలలో నాలుగుచోట్ల కేటీఆర్ సభలు
- నేడు ఆదిలాబాద్‌లో రైతు గర్జనతో మొదలు
- 9న నిజామాబాద్, 11న నిర్మల్‌లో సభలు
- 29న కరీంనగర్‌లో దీక్షా దివస్ కార్యక్రమం
- కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పోరుబాట
- ఒకే నెలలో నాలుగు జిల్లాల్లో కేటీఆర్ బహిరంగ సభలు
- నేడు ఆదిలాబాద్ నుంచి రైతు గర్జన సదస్సులకు శ్రీకారం

హైదరాబాద్/ఆదిలాబాద్, **అభ్యుదయం**

కాంగ్రెస్ పాలనలో దగాపడ్డ రైతులకు బాసటగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రణభేరి మోగించనున్నారు. ఇందులో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 'రైతు గర్జన' సదస్సులు నిర్వహించనున్నారు. నేటి ఆదిలాబాద్ పర్యటన నుంచి ప్రారంభం కాబోతున్న ఈ క్షేత్రస్థాయి యాత్ర ప్రధానంగా రేవంత్‌రెడ్డి సర్కార్‌లో వంచనకు గురైన రైతులు, కార్మికులు, సామాన్యుల పక్షాన సాగనున్నది. క్షేత్రస్థాయిలో సమస్యలు స్వయంగా తెలుసుకుంటూ, మొద్దునిద్ర పోతున్న సర్కార్‌ను నిలదీసేందుకు కేటీఆర్ నడుంబిగించారు. 1న ఆదిలాబాద్, 11న నిర్మల్, 19న నిజామాబాద్‌లో నిర్వహించే రైతు గర్జన సదస్సులు, 29న కరీంనగర్‌లో నిర్వహించే ర్యాలీలో కేటీఆర్ పాల్గొననున్నారు.

మిగతా 2లో



ర్యాపిడోలో బంగారం పంపిస్తే..

- ర్యాపిడో పార్సిల్ సర్వీస్‌లో భారీ మోసం.. బంగారంతో డ్రైవర్ పరార్
- రూ.62,383 విలువైన బంగారు ఆభరణాలతో ఉడాయింపు
- నాగోల్‌కు ఆభరణాలు పంపిస్తే మధ్యలోనే మాయం
- పెట్రోల్ ఖర్చులంటూ అదనంగా రూ.100 వసూలు
- పార్సిల్ అందలేదని ఫోన్ చేస్తే నంబర్ బ్లాక్
- వివో కార్యాలయం నుంచి బంగారు ఆభరణాలు తీసుకెళ్లిన డ్రైవర్
- బంధువులకు చేరాల్సిన పార్సిల్ డ్రైవర్ చేతిలోనే మాయం
- ర్యాపిడో కస్టమర్ కేర్‌ను ఆశ్రయించిన బాధితుడు
- న్యాయం కోసం జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

రాజకీయాల్లో ఓ శకుని.. శిఖండి గా జగన్

-ఎన్నికల్లో అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
-మరో 24 గంటల్లో వైకాపాను భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధం
-కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టడం ఖాయం
-ఓటమిని జీర్ణించుకోలేక వ్యక్తిగత ప్రతిష్ఠపై జగన్ దాడి
-మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

అమరావతి, **అభ్యుదయం**మరో 24 గంటల్లో పురపాలక ఎన్నికల ద్వారా వైకాపాను భూస్థాపితం చేసి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు విశాఖ నుంచి అనంతపురం వరకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, భాజపా జాతీయ నాయకుడు సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎదురయ్యే పరాజయాన్ని జీర్ణించుకోలేక జగన్ రాజకీయాల్లో శకుని పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సొంత సోదరి కుమార్తె వివాహానికి ఆమె ఇంటినే ఇచ్చేందుకు కూడా





ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణ

-తయారీ రంగంలో 7.7 శాతం వృద్ధి: మంత్రి దుద్దిళ్ల
- 'మివీ' మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం
-యువతకు ఉపాధి కల్పించాలి: ఏపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల
- ఎలక్ట్రానిక్స్ తయారీకి తెలంగాణను హబ్‌గా తీర్చిదిద్దుతాం
- రూ.200 కోట్లతో మివీ నూతన తయారీ కేంద్రం ఏర్పాటు
- తుక్కుగూడ ఈ-సిటీలో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభం
- తయారీ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- తయారీ రంగంలో 7.7 శాతం వృద్ధి సాధించాం: మంత్రి శ్రీధర్‌బాబు
- ఇయర్‌బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్ల తయారీ
- వన్ 5జీ స్మార్ట్‌ఫోన్‌తో మొబైల్ రంగంలోకి మివీ
- స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి:

రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్..



హైదరాబాద్ : **అభ్యుదయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మియాపూర్ భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిపోనున్నారని దుయ్యబట్టారు. సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని వ్యాఖ్యనించారు.మియాపూర్ భూములు తెలంగాణ ప్రభుత్వానికి చెందినవేనని సుప్రీంకోర్టు వెల్లడించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అబద్ధాలతో క్రెడిట్ చోరీలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

మిగతా 2లో

మనమిత్ర ఆలోచన అద్భుతం

-ఆర్టీజీఎస్ నుంచి విపత్తుల నిర్వహణ విధానం భేష్
-ఏపీ చొవర మిగిలిన రాష్ట్రాలకూ ఆదర్శం కావాలి
-కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్

అమరావతి, **అభ్యుదయం**

అర్నబ్ తుపాన్ కలిగించిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వ పరిశీలనా బృంధం రాష్ట్రానికి వచ్చింది. ఇందులో భాగంగా శనివారం ఈ బృందం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించింది. ఆర్టీజీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ లు ఈ బృందానికి స్వాగతం పలికారు. అర్నబ్ తుపాన్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయిక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన బృందం రాష్ట్రానికి వచ్చింది. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ అధికారులు తుపాన్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముందస్తు సన్నద్ధత చర్యల గురించి కేంద్ర బృందానికి వివరించారు.



ప్రాణనష్టం తగ్గించగలిగాం:

అర్నబ్ గురించి ఆరు రోజుల ముందు నుంచే ప్రజలను నిరంతరం అప్రమత్తం చేశాం, ఆర్టీజీఎస్ నుంచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎన్ డీఎంఏ) నుంచి ప్రజలకు నిరంతరం తుపాన్ హెచ్చరికలు జారీ చేశామని ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు.



బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత తీవ్ర ఖండన
- బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి పరామర్శ
- విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం
- మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తాం

2లో

రాజకీయాల్లో ఓ శకుని.. శిఖండి గా జగన్

అంగీకరించని వ్యక్తి, రాజకీయాల్లో మాత్రం శకునిలా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని మండిప డ్డారు. సొంత ప్రసార మాధ్యమాల ద్వారా వాస్తవాలను వక్రీకరిస్తూ వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేయడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు.

తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక వ్యక్తుల పేర్లతో తప్పుడు ప్రచారాలు చేయించడం, ఆడియోలోని సారాంశాన్ని వక్రీకరించి రాజకీయ గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. ధర్మవరంలో రెండేళ్ల కిందట కలవల రాము స్థల వివాదంలో న్యాయం చేయాలని కోరుతూ మాట్లాడిన అంశాలను వక్రీకరించి, తాను బెదిరించినట్లు ఇప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తన ద్వారా ఆయనకు న్యాయం జరిగిందని, అయితే వాస్తవాలను వక్రీకరించి రాజకీయాలకు ముడిపెట్టడం ద్వారా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

శిఖండిలా తెరవెనుక ఉండి తప్పుడు ప్రచారాలు:

తాను ఇటీవల అనంతపురంలో ఉద్యోగులతో మాట్లా డుతూ వారి సమస్యల పరిష్కారానికి అనుకూలంగా స్పందిస్తే, బెదిరించినట్లు జగన్ సొంత మీడియా ద్వారా ప్రచారం చేయించారని మంత్రి గుర్తు చేశారు. అయితే స్వయంగా ఆనాటి ఉద్యోగులే ఆ ప్రచారాన్ని ఖండించారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా శిఖండిలా తెరవెనుక ఉండి తన మీడియా ద్వారా వ్యక్తులపై బురదజల్లడం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు.

ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన అంశాలను కూడా వక్రీకరించడం ఏమిటని ప్రశ్నించారు.రాజకీయ విమర్శలు చేయాలంటే ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలి. మీ హయాంలో ప్రజలకు ఏం చేశారు? ఏయే హామీలు అమలు చేశారు? రాష్ట్రానికి ఏం మేలు చేశారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పండి. అంతేకానీ వ్యక్తిగత వివాదాలను రాజకీయాలకు ముడిపెట్టి, వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని మంత్రి ప్రశ్నించారు.

వైశ్యుల పేర్లను రాజకీయ వివాదాల్లోకి లాగి వారి ఓట్లను పొందాలని చూడటం రాజకీయ రాక్షస క్రీడ అని సత్యకుమార్ యాదవ్ దుయ్యబట్టారు. విజయవాడలో చేనేత కార్మికుడిని కిడ్నాప్ చేసి కొట్టిన ఘటనపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సొంత జిల్లాలోని ప్రొద్దుటూరులో చేనేత కార్మికుడిని హత్య చేసింది ఎవరో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు కులాల పేరుతో సమాజంలో చీలికలు తెచ్చే ప్రయత్నం చేయడం ఏమిటని నిలదీశారు. వైశ్యులు రాజకీయ పార్టీల చేతిలో పావులు కాదని, తమకు నచ్చిన నాయకుడిని, పార్టీని స్వేచ్ఛగా ఎంచుకునే హక్కు వారికుందని స్పష్టం చేశారు. వైశ్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి తమ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. విజయవాడతో పాటు అనంతపురంలోనూ వైశ్య వర్గం నుంచి తమకు విశేష మద్దతు ఉందని, ఆయా ప్రాంతాల్లో సుమారు 90 శాతం మంది వైశ్య ఓటర్లు తమకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం కూడా వైశ్య వర్గ ప్రతినిధులు తమ మద్దతును స్పష్టంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి వర్గాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగి, కులాల మధ్య అపోహలు సృష్టించి ఓట్లు పొందాలనుకోవడం జగన్ మానుకోవాలని హితవు పలికారు.

బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

అమరావతి, అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఘటనను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా ఖండించారు. ఘటనపై స్పందించిన ఆమె బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి ధైర్యం చెప్పారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాప్తాడులో చోటుచేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని, పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. విద్యార్థిని త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని, ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుఫానుగా మారే అవకాశమున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ 2వ తేదీ సాయంత్రానికి తుఫాను ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశం ఉందని, నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరి, పత్తి, మిర్చి, ఉద్యాన పంటల పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలను సిద్ధం చేసుకోవాలని, కోతలు పూర్తయిన పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించి తడవకుండా కాపాడుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు పంట కోతలు, పురుగుమందుల పిచికారీ, ఎరువుల వినియోగాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. బలమైన గాలులు, పిడుగులు పడే సమయంలో రైతులు పొలాల్లోకి వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో అందుబాటులో ఉంటూ పంటల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని తగ్గించే సాంకేతిక సూచనలు అందించాలని, అవసరమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

వర్షాల ప్రభావంతో ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందిం చాలని, రైతుల నుంచి అందే సమాచారాన్ని ఎప్పట కప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని సూచిం చారు. ఇటీవల తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు మరోసారి వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు.

మనమిత్ర ఆలోచన అద్భుతం

7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు నిరంతరం తుపాన్‌కు సంబంధించి హెచ్చరికలు జారీ చేశాం. తుపాన్ తీరం దాటే సమయంలో ప్రజలు ఎవ్వరూ కూడా తమ ఇళ్ల నుంచి బయటకు రాకుండా చేయడంతో పాటు రహదారులపై వాహనాల రాకపోకలను నిలిపేశాం, తద్వారా ప్రాణ నష్టం పెద్దగా వాటిల్లకుండా చేయగలిగాం. తుపాన్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వివిధశాఖల మధ్య సమన్వయంతో పనిచేసేలా ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షించాం. వివిధ శాఖలు తుపాను సహాయ చర్యలు చేపట్టడానికి జిల్లా, మండల స్థాయిలో 3,455 కంట్రోలు రూములు ఏర్పాటు చేసుకున్నాయి, 3,918 నోడల్ అధికారులను నియమించాం. 2,199 తుపాన్ షెల్టర్లను 20 జిల్లాలో ఏర్పాటు చేశాం. 34,716 మందిని ఈ షెల్టర్లకు తరలించాం. సహాయక చర్యల కోసం 16 ఎన్డీఆర్ ఎఫ్, 11 ఎస్‌డీఆర్ ఎఫ్ బృందాలను 14 జిల్లాలకు తరలించాం, అత్యవసర వైద్య సేవల కోసం 1,355 అంబులెన్సు వాహనాలను సిద్ధం చేసి ఉంచాం, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 3,012 మంది గర్భిణిలను ఆసుపత్రులకు తరలించాం. తుపాన్ సమయంలో ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే అత్యవసర సాయం కోసం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆ సమస్యలను ప్రభుత్వానికి షేర్ చేసే సదుపాయం కల్పించాం. వచ్చిన సమస్యలను వచ్చినట్లే పరిష్కరించాం.

ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణ

మహేశ్వరం, అక్టోబరు 31 ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ఈ-సిటీలో రూ.200 కోట్లతో ఏర్పాటు చేసిన మివీ (ఎంఐవీఐ) నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన మివీ సంస్థ ఇయర్‌బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్లు తదితర ఆడియో ఉత్పత్తులను తయారు చేస్తోంది.

తాజాగా వన్ 5జీ స్మార్ట్ ఫోన్‌తో మొబైల్ తయారీ రంగంలోకి మివీ అడుగు పెట్టింది. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తయారీ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు.

రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్.
భూములను కాపాడిందే బీఆర్ఎస్ : మాజీ మంత్రి హరీష్‌రావు

మియాపూర్ భూముల విషయంపై సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కాపీ కూడా ఇంకా రాకముందే ఆ భూములను అమ్ముకోవాలనే ఆతృత సీఎంలో కనిపించిందని ఆరోపించారు.

కేసీఆర్ సీఎం అయ్యాక వైద్యనాథన్ అనే సీనియర్ అడ్వకేట్‌ను నియమించి భూములు ప్రభుత్వానికి దక్కేలా న్యాయపోరాటం చేసి కాపాడారని గుర్తు చేశారు. మంచిరేవులలో 142 ఎకరాలు కాపాడామని గొప్పలు చెప్పుకుంటే కాంగ్రెస్ ఆ భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేలా ప్రయత్నించిందని పేర్కొన్నారు.మంచిరేవుల్లోని 10 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. భూపాలపల్లి భూములు, హయాత్‌నగర్‌లోని భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ అన్నిరకాలుగా కాపాడిందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లను రేవంత్ రెడ్డి అప్పుగా తెచ్చుకున్నారని వెల్లడించారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

అమరావతి,పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడికి తావులేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడమే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ భవన్ లో గల రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన వివరాలు వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి గత మూడు, నాలుగు నెలలుగా వివిధ స్థాయిల్లో అనేక సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు నిరంతరం పర్యవేక్షణ చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించామని చెప్పారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం తమ మొదటి ప్రాధాన్యత అని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకుని స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే తగిన శిక్షణ అందించినట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని స్థాయిల్లో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్ల వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు కలిపి 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నోటిపై చేసినట్లు కమిషనర్ తెలిపారు.

వీటిలో ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాలను మినహాయించి, 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరగనున్నాయని వివరించారు.

మొత్తం 3,942 వార్డులకు గాను 756 వార్డుల్లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లలో 118 మంది, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 638 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 17 మంది చైర్‌పర్సన్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

ర్యాపిడోలో బంగారం పంపిస్తే..
ఆభరణాలతో ఉడాయించిన డ్రైవర్!

ర్యాపిడోలో బైక్ పార్సిల్ బుక్ చేసి బంగారు ఆభరణాలు పంపించాలనుకున్న ఓ వ్యక్తికి ఊహించని షాక్ తగిలింది. పార్సిల్‌ను గమ్యస్థానానికి చేర్చాల్సిన డెలివరీ డ్రైవర్.. అందులోని రూ.62,383 విలువైన బంగారు ఆభరణాలతోనే ఉడాయించాడు. దానికంటే ముందు పెట్రోల్ ఖర్చులకు డబ్బులు కావాలని అదనంగా రూ.100 వసూలు చేసి మరీ వెళ్లాడు. కానీ ఎంత సమయమైనా పార్సిల్ అందకపోవడంతో కంగారుపడి ఫోన్ చేయగా.. బాధితుడి నంబర్‌ను బ్లాక్ చేశాడు. ఈ వింత ఘటన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో వెలుగుచూసింది.దత్త ప్రసాద్ నల్లపాటి అనే వ్యక్తి బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని వివో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. నాగోల్‌లోని తన బంధువుల ఇంటికి బంగారు ఆభరణాలు పంపించాలని అనుకున్నాడు. రూ.62,383 విలువైన బంగారపు ఉంగరాలు, గాజులను ఒక పార్సిల్‌లో ప్యాక్ చేశాడు. వాటిని పంపించేందుకు ర్యాపిడో పార్సిల్ సర్వీస్‌ను బుక్ చేశాడు. అనంతరం బంగారం ఉన్న పార్సిల్‌ను ర్యాపిడో డ్రైవర్‌కు ఇవ్వాలని సూచించాడు. ఇక కార్యాలయానికి వచ్చిన ర్యాపిడో డ్రైవర్ గీతిమెట్టు మురళికి సెక్యూరిటీ గార్డు పార్సిల్ అందజేశాడు.సందర్భంగా పార్సిల్‌ను తీసుకున్న ర్యాపిడో డ్రైవర్.. పెట్రోల్ ఖర్చుల కోసం అదనంగా రూ.100 ఇవ్వాలని అడిగాడు

ఇదే విషయం సెక్యూరిటీ గార్డు చెప్పడంతో ర్యాపిడో డ్రైవర్‌కు దత్త ప్రసాద్ రూ.100 ఫోన్ పే చేశాడు. దీంతో ర్యాపిడో డ్రైవర్ పార్సిల్ తీసుకుని అక్కడి నుంచి బయల్దేరాడు. కాసేపటికి డ్రైవర్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చి నాగోల్‌లోని బంధువులకు కాల్ చేయగా.. తమకు ఇంకా పార్సిల్ అందలేదని చెప్పారు. కంగారుగా మళ్లీ ర్యాపిడో డ్రైవర్‌కు కాల్ చేయగా.. దత్త ప్రసాద్ ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. మోసపోయానని గ్రహించిన దత్త ప్రసాద్ వెంటనే.. ర్యాపిడో కస్టమర్ కేర్‌ను సంప్రదించాడు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై గులాబీ గర్జన

బాధిత రైతు కుటుంబాలకు ఓదార్పు

పంట నష్టం, వ్యవసాయ సంక్షోభంతో ఇటీవల పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా వారి కుటుంబాలను పర్యటనలో భాగంగా కేటీఆర్ పరామర్శించనున్నారు. బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. క్లిష్ట సమయంలో రైతాంగానికి తోడుగా నిలువడమే కాకుండా కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.పరామర్శల అనంతరం రైతు గర్జన సదస్సులు నిర్వహించనున్నారు. ఇదే సందర్భంలో ఆయా జిల్లాల ముఖ్య నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల సమన్వయకర్తలతో కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై శ్రేణులకు మార్గనిర్దేశం చేయనున్నారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొన్నది.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్నాహక సమావేశం

కేటీఆర్ పర్యటన విజయవంతం చేసే బాధ్యతను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భుజానికెత్తుకొని కార్యాచరణను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం నేరడిగొండ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామాలు, మండలాల వారీగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, కేటీఆర్ రాక సందర్భంగా ఆదిలాబాద్ పట్టణం గులాబీమయం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతాంగానికి పార్టీ ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

మార్కెట్లో కుప్పలు కుప్పలుగా కల్తీ జీఎల్‌పీ-1 మందులు..

చైనాకు చెందిన రెండు ఔషధ తయారీ సంస్థలపై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) దిగుమతి హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంస్థల్లో తనిఖీల సందర్భంగా పారిశుద్ధ్య లోపాలు, నాణ్యత నియంత్రణలో నిర్లక్ష్యం, పత్రాల నిర్వహణలో అవకతవకలు బయటపడినట్లు సమాచారం. బరువు తగ్గించే జీఎల్‌పీ-1 మందుల తయారీలో ఉపయోగించే క్రియాశీల ఔషధ పదార్థాలను ఈ సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయి. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం.. చెంగ్డు షెంగ్నువో బయోఫార్మ్ సంస్థలో పరికరాలపై నల్లని బూజు, కలుషితమైన నేలలు, కీటకాలు కనిపించాయి. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు ఉద్యోగులు పత్రాలను దాచేందుకు, ఉత్పత్తుల నమూనాలను సింక్‌లలో పోసేందుకు ప్రయత్నించినట్లు నివేదిక పేర్కొంది. ఆగస్టులో నిర్వహించిన తనిఖీల్లో కాలుష్య నియంత్రణ, ఉత్పత్తి నాణ్యత, పరీక్షల ఫలితాల విశ్వసనీయత సహా ఎనిమిది అంశాలపై ఎఫ్‌డీఏ అభ్యంతరాలు నమోదు చేసింది.

పత్రాలను సరిగ్గా పరిశీలించలేదా..

మరో సంస్థ నాన్జింగ్ చెంగాంగ్ ఫార్మాసూటికల్‌లో బయటి సరఫరాదారుల నుంచి కొనుగోలు చేసిన క్రియాశీల ఔషధ పదార్థాల భద్రత, నాణ్యతకు సంబంధించిన పత్రాలను సరిగా పరిశీలించకుండానే ఆమోదించినట్లు గుర్తించారు. ఔషధ తయారీలో పదార్థాల నాణ్యతను పరీక్షించడం, సరఫరాదారుల విశ్వసనీయతను నిర్ధారించడం ఎంతో ముఖ్యం. ఈ రెండు సంస్థలను ఎఫ్‌డీఏ దిగుమతి హెచ్చరిక జాబితా 66-40లో చేర్చింది. ఈ చర్య ద్వారా నిబంధనలు పాటించని సంస్థల



ఉత్పత్తులను అమెరికా మార్కెట్లోకి రాకుండా అడ్డుకోవచ్చు. అయితే, ఈ హెచ్చరికల వల్ల ఆ సంస్థల ఉత్పత్తులన్నీ కలుషితమయ్యాయని లేదా రోగులకు హాని కలిగించాయని నిర్ధారించలేం.

జీఎల్‌పీ-1 మందులే ఎక్కువ..

సెమాగ్లూటైడ్, టిర్జెపటైడ్ అనే పదార్థాలను ఓజెంపిక్, వేగోవీ, మౌంజారో, జెప్‌బౌండ్ వంటి మందుల్లో ఉపయోగిస్తారు. ఇవి రక్తంలో చక్కెర నియంత్రణ, ఆకలిపై ప్రభావం చూపుతాయి. టైప్-2 మధుమేహం, బరువు నియంత్రణ కోసం వీటిని వైద్యులు సూచిస్తారు. ప్రత్యేక రోగుల అవసరాల కోసం తయారుచేసే మిశ్రమ మందులు మాత్రం ఎఫ్‌డీఏ ఆమోదించిన బ్రాండెడ్ మందులతో సమానం కావు. వాటిని మార్కెట్లోకి విడుదలకు ముందు ఎఫ్‌డీఏ విడిగా ఆమోదించదు. అక్టోబరులో 48 జీఎల్‌పీ-1 పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలించగా, 21 శాతం నిబంధనలు పాటించలేదని ఎఫ్‌డీఏ వెల్లడించింది.

ఈ నేపథ్యంలో బరువు తగ్గించే ఇంజెక్షన్లు వాడేవారు వైద్యుల సూచనలతో, అనుమతి పొందిన ఔషధ విక్రయ కేంద్రాల నుంచే మందులు కొనుగోలు చేయాలి. గుర్తుతెలియని వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల ద్వారా విక్రయించే మందులకు దూరంగా ఉండాలి. మందులపై సందేహాలుంటే వైద్యుడిని సంప్రదించాలి. చికిత్సను సొంతంగా అకస్మాత్తుగా నిలిపివేయకూడదు. ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వైద్య సలహా తీసుకోవాలి. మందుల తయారీలో పారిశుద్ధ్యం, సరైన పత్రాల నిర్వహణ, నాణ్యత నియంత్రణ ఎంత ముఖ్యమో ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

బెంగళూరులోని యలహంక ప్యాలెస్ నా బిడ్డల హక్కు : వైఎస్ షర్మిల



కర్ణాటక రాజధాని బెంగళూరులోని యలహంక ప్యాలెస్ తన బిడ్డల హక్కని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన కుమార్తె వివాహానికి సంబంధించి తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా ఆమె కీలక ప్రకటన చేశారు. యలహంక ప్యాలెస్ నా తండ్రి తిరిగిన ఇల్లని, అందుకే నా కుమార్తె అక్కడే తన వివాహం చేయాలని కోరిందని పేర్కొన్నారు. సొంత ఇంట్లో వివాహం చేయడం తల్లిదండ్రుల అదృష్టమని వ్యాఖ్యానించారు.తన ఇల్లే పెళ్లివేదిక కావాలన్న బిడ్డ ఆకాంక్షను నెరవేర్చలేకపోయామని తాము బాధపడుతున్నామని షర్మిల ఆవేదన వ్యక్తంచేశారు. నా కుమార్తె అంజలి వివాహం వివాదం లేకుండా జరిపించాల్సిన బాధ్యత నాపై ఉన్నదని అన్నారు.

వివాదం దృష్ట్యా యలహంక ఇంట్లో కాకుండా వేరేచోట నా కుమార్తె వివాహం చేయాలని నిర్ణయించామని చెప్పారు. నాది కాని దాని కోసం ఆశపడే నీచత్వం తనది కాదని అన్నారు. జగన్ సీఎం అయ్యేవరకు యలహంక ప్రాపర్టీ ఉమ్మడిగా ఉందని, ఆస్తుల పంపకాల్లో యలహంక వందశాతం తనకు, తన పిల్లల భాగానికి వచ్చిందనేది దేవుడి సాక్షిగా నిజమని షర్మిల ఎక్స్‌లో పోస్టు చేశారు.

కండరాల క్షీణతతో బాధపడే చిన్నారులకు అండగా ఉంటాం: సజ్జనార్



హైదరాబాద్, అక్టోబరు 31 కండరాల క్షీణత, బలహీనత (మస్క్యులర్ డిస్ట్రోఫీ)తో బాధపడే చిన్నారులకు అండగా ఉంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ భరోసా కల్పించారు. మస్క్యులర్ డిస్ట్రోఫీని జెనెటిక్ టెస్టుల ద్వారానే అరికట్టగలమని వ్యాఖ్యానించారు. కండరాల క్షీణత వ్యాధిపైన దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లాడారు. చాలా ప్రాంతాల్లో కండరాల క్షీణతతో బాధపడుతున్న చిన్నారులను తాను చూశానని తెలిపారు. బాధిత పిల్లలకు భారత్ ఎండీ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్ ఎండీ ఫౌండేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.మనలో ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. కండరాల క్షీణత అనేది చాలా తీవ్రమైన వ్యాధి అని చెప్పుకొచ్చారు. పిల్లలకు తీవ్రమైన వ్యాధి ఉన్నప్పటికీ, వాళ్లను అపురూపంగా చూసుకుంటున్నారని... అలాంటి తల్లిదండ్రులు చాలా గ్రేట్ అని అభినందించారు. ఈ వ్యాధి ఉన్న చిన్నారుల సింగిల్ పేరెంట్స్‌ను కూడా తాను చాలామందిని చూశానని అన్నారు. అలాంటి తల్లిదండ్రులకు తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

ఆ చిన్నారులు స్ఫూర్తిదాయకం..


దాదాపుగా 60 మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని సజ్జనార్ తెలిపారు. ఈ 60 మంది పిల్లలు చాలామంది వెరీ టాలెంటెడ్‌గా ఉన్నారని.. వాళ్లు మన అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నవాళ్లే కొంతమంది జీవితం భారంగా ఉందని ఫీల్ అవుతారని తెలిపారు. కానీ తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల్లో చిరునవ్వును చూసి తనకు చాలా ఆనందంగా అనిపించిందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు.. పూర్తి వివరాలివే..



హైదరాబాద్, అక్టోబరు 31 కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నవంబర్ 2వ తేదీన పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. బేగంపేట నుంచి కాకతీయ హోటల్‌కు వెళ్లనున్నారు. 4గంటల వరకు కాకతీయ హోటల్‌లో కేంద్ర హోం మంత్రి బసచేయనున్నారు. 4గంటలకు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో అమిత్ షా పాల్గొననున్నారు.5 గంటల నుంచి 5:30 వరకు ఎంజే మార్కెట్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌కు అమిత్ షా హాజరుకానున్నారు. అనతరం 6గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు ఉన్న రిజర్వ్ షెడ్యూల్‌లో రాష్ట్రంలోని ప్రముఖులను కేంద్ర హోం మంత్రి కలిసే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ ముఖ్య నేతలతో కూడా అమిత్ షా భేటీ అయ్యే ఛాన్స్ ఉంది

ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు.. పోలింగ్‌కు సర్వం సిద్ధం



అమరావతి, అక్టోబరు 31 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేపు (ఆదివారం) జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. తొలిదశలో 100 పట్టణ స్థానిక సంస్థలకు (13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంస్థలు/నగర పంచాయతీలు) ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 17 మున్సిపల్ ఛైర్మన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. 13 మేయర్, 70 మున్సిపల్ ఛైర్మన్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. బరిలో 153 మంది మేయర్ అభ్యర్థులు, 367 మంది మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు ఉన్నారు. మొత్తం 3,942 వార్డు స్థానాలకు గానూ 755 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్ జరగనున్న 3,186 వార్డుల్లో 9,742 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం ఓటర్ల సంఖ్య 99.36 లక్షలు ఉండగా.. వీరిలో మహిళా ఓటర్ల సంఖ్యే అత్యధికం (51.05 లక్షలు), పురుష ఓటర్లు 48.29 లక్షలు ఉన్నారు.మొత్తం 12,244 పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, ఏకగ్రీవాలు మినహాయించి 11,378 కేంద్రాల్లో పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్నికల పర్యవేక్షణకు 14,628 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాలు: 3,535, అతి సమస్యాత్మక: 2,131, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు: 71లను గుర్తించారు. ఎన్నికల సిబ్బంది: 13,504 మంది, ప్రిసైడింగ్ అధికారులు: 13,504 మంది, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు: 51,716 మంది, ఇతర పోలింగ్ సిబ్బంది ఉన్నారు. ఓట్ల లెక్కింపు కోసం: 138 కౌంటింగ్ కేంద్రాలు, 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ విధుల్లో 27,324 మంది అసిస్టెంట్లు పాల్గొననున్నారు.

విద్యార్థినిపై దాడి.. రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలనకి నిదర్శనం- వైఎస్ జగన్



అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఒక వ్యక్తి చెట్లు నరికే మెకనైజ్డ్ చైన్‌సా (రంపం)తో అత్యంత దారుణంగా దాడి చేశాడు. ఈ ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ వేదికగా ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలాయనడానికి ప్రభుత్వ పాఠశాల గదిలోనే విద్యార్థినిపై జరిగిన ఈ క్రూరమైన దాడే నిదర్శనమని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' (అరాచక పాలన) సాగుతోందని, రాజకీయ కక్షసాధింపులపైనే ప్రభుత్వం దృష్టి పెట్టడం వల్లే నేరస్థులు చట్టానికి భయపడకుండా స్వైరవిహారం చేస్తున్నారని ఆరోపించారు. విద్యాసంస్థల్లో కూడా పిల్లలకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తూ, సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణ సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.

అసలేం జరిగిందంటే..

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం క్లాసులు జరుగుతున్న సమయంలో హేమంత్ అనే వ్యక్తి ఒక ఎలక్ట్రిక్ రంపంతో (చైన్‌సా) పదో తరగతి గదిలోకి దూసుకువచ్చాడు. క్లాస్‌రూమ్‌లోనే ఒక విద్యార్థినిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమెకు ముఖం, తల, పొత్తికడుపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి, కుడిచేయి దాదాపు తెగిపోయే స్థితికి చేరింది. ఆ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడింది. ఇద్దరు బాలికలను ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం చేర్చారు. పాఠశాలలో మరమ్మతు పనులు జరుగుతుండటంతో, అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది నిందితుడిని ఏదో పనివాడిగా భావించి లోపలికి అనుమతించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థా నంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తు న్నారు. అయితే..యాదాద్రి, అక్టోబర్ 31: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నేడు (శనివారం) గవర్నర్ దంపతులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండర్‌ను శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు విరాళాలు.. డీజీపీకి చెక్కుల అందజేత



హైదరాబాద్, అక్టోబరు 31: యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.42.5 లక్షల సీఎస్ఆర్ నిధులు జమ అయ్యాయి. ఈ స్కూల్‌కు మూడు కార్పొరేట్ సంస్థల నుంచి రూ.42.5 లక్షల విరాళం అందాయి. కోహినూర్ గ్రూప్‌నకు చెందిన ూూు ూనబుుతీవ =ుుశ్రీశీతీం రూ.25 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు సంస్థ ప్రతినిధులు చెక్కును ఇచ్చారు.పుజోలానా మెషినరీ ఫ్యాబ్రికేషన్స్ ఎండీ ఆదిత్య పాయ్, ఆర్యన్ ప్రెసిషన్ సంస్థ తరఫున రూ.10 లక్షల విరాళం అందజేశారు. దివ్యశక్తి గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్ రవీంద్ర కుమార్ అగర్వాల్ రూ.7.5 లక్షలు ఇచ్చారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చిన సంస్థల ప్రతినిధులను డీజీపీ ఆనంద్ అభినందించారు. పోలీసు సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయా సంస్థలు సహకారం అందిస్తున్నాయని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు

ఎన్నికల విధులకై... సర్వ సన్నద్ధమై..!!

- ఉత్సాహంగా హాజరైన సిబ్బంది
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో నమోదు..
- ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు..మొత్తం ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ, అబ్జర్వర్లు
- బాధ్యతల నిర్వహణపై సిబ్బందికి సూచనలు





హాజరైన సిబ్బంది పోలింగ్ కేంద్రాల వారీగా తమకు కేటాయించిన సామగ్రిని తనిఖీ చేసుకున్నారు. భోజనం అనంతరం తమకు కేటాయించిన వాహనాలలో గట్టి భద్రత మధ్య పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. విధుల నిర్వహణకు అవసరమైన సూచనలు చేసి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వారికి చెప్పారు. ఎన్నికల సంఘు నిబంధనల మేరకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితిని మైక్రో అబ్జర్వర్లు నిరంతరం నిశితంగా గమనిస్తూ ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు.

ఒంగోలు బ్యూరో, అక్టోబర్ 31:
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సిబ్బంది తమ కేటాయించిన కేంద్రాలకు వెళ్లారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒంగోలు కార్పొరేషన్ కు సంబంధించి శనివారం రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.హెప్సిబా రాణి, వ్యయ పరిశీలకులు వివేక్ సందర్శించి ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికల విధులకు

జగన్నాథపురం పాఠశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు





,తర్లుపాడు, అక్టోబర్ 31:
తర్లుపాడు మండలం జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు జగన్ మాట్లాడుతూ.. దేశ తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా పనిచేసిన వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి దేశ ఐక్యతకు విశేష కృషి చేశారని కొనియాడారు. అందుకే ఆయనను ఉక్కుమనిషిగా పిలుస్తారని పేర్కొన్నారు.1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నడియాడ్‌లో జన్మించిన పటేల్, న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించి బార్డోలీ సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని విద్యార్థులకు వివరించారు.
దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1991లో మరణానంతరం భారతరత్న పురస్కారం లభించిందని తెలిపారు. ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎం. అనూష, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక కూటమి జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించండి.

-- మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి



కొనకనమిట్ల, అక్టోబర్ 31:
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కొనకనమిట్ల మండలంలో కూటమి జెడ్పిటిసి అభ్యర్థి కామసాని రామిరెడ్డి మరియు స్థానిక కూటమి ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించాలని వాగమడుగు, మునగపాడు ఎంపీటీసీల ప్రాదేశికాల పరిధిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాగమడుగు గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మార్కాపురం సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి హైదరాబాదు నుంచి దిగుమతి అయ్యాడని అతనికి స్థానిక పరిస్థితులు పట్ల అవగాహన లేదు అని స్థానికుడైన మన కూటమి అభ్యర్థి కామసాని రామిరెడ్డి మరియు ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తారని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అరాచకం అన్యాయం రాజ్యమేలాయని ఎంతసేపు బటన్ నొక్కామని వైసిపి నాయకులు అంటుంటారు అని కానీ ఒక పెన్షన్ 3000 రూపాయలు ఇవ్వడానికి 4:6 సంవత్సరాలు తీసుకున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదని అన్నారు . అమ్మఒడి పేరుతో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తామని బుటకపు టకపు వాగ్దానం చేసి ఒక్క విద్యార్థికి ఆర్థిక సహాయం పరిమితం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని అన్నారు.మా ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నామని ఇప్పటికే పెన్షన్ ను 4000 రూపాయలకు పెంచామని తల్లికి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమంది విద్యార్థులకు సంవత్సరానికి 13000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఎకౌంట్లో జమ చేస్తున్నాము, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, సంవత్సరానికి కుటుంబానికి మూడు ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని, అన్న క్యాంటీన్ పేరుతో ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అన్నారు. గతంలో ఈ నియోజకవర్గానికి చేయనంతగా మన ప్రభుత్వం ప్రజలకు చేసిందని మార్కాపురం జిల్లా ఇచ్చామని, వెలుగొండ ప్రాజెక్టు సాధించామని, మునుపెన్నడూ లేని విధంగా ఇంటింటికి పైప్ లైన్ తెచ్చామని ఇది చరిత్రాత్మకమని, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వేస్తున్నామని, హర్టికల్చర్ హబ్ ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో మన జిల్లాకు 5 వేల కోట్ల రూపాయలు వస్తాయని తద్వారా గ్రామాల్లోని తారు రోడ్లు, కోల్డ్ స్టోరేజ్ లు, పండ్ల మొక్కలు ఇస్తామని తద్వారా రైతులు హార్టికల్చర్ హబ్ ద్వారా కోట్ల రూపాయలు అర్జిస్తారని అన్నారు.
ఎప్పుడు లేని విధంగా కొనకనమిట్ల మండలంలో మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.
ఎప్పుడు లేనంతగా అభివృద్ధి చేస్తున్న మా కూటమి ప్రభుత్వానికి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామసాని రామిరెడ్డి కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలి

ఎన్నికల ప్రచారంలో కందుల రోహిత్ రెడ్డి




దోర్నాల, అక్టోబర్ 31:పెద్ద దోర్నాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా దోర్నాల--5 ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల రమకు మద్దతుగా జడ్పీటీసీ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డి తనయుడు కందుల రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని కడపరాజుపల్లి గ్రామంలో స్థానిక కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఎంపీటీసీ అభ్యర్థి కాకర్ల రమతో పాటు జడ్పీటీసీ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.
కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి విజయాన్ని అందించాలని రోహిత్ రెడ్డి కోరారు. గ్రామంలో ఓటర్లను కలుసుకుంటూ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెబ్ కాస్టింగ్ వీక్షణకు విస్తృత ఏర్పాట్లు



ఒంగోలు బ్యూరో, అక్టోబర్ 31:మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ సరళిని ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ తోపాటు చీమకుర్తి, అద్దంకి మున్సిపల్ ఎన్నికలు జరిగే ప్రతి పోలింగ్ గదిలో సిసి టీవీలు ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ఆయా కేంద్రాలలోని పరిస్థితిని నిశితంగా గమనించేలా కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం చేశారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శనివారం పరిశీలించారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి లైవ్ వెబ్ కాస్టింగ్ వీక్షించే సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నంబర్ ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకునే సిబ్బందికి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి ఏమైనా అభ్యర్థనలు, ఫిర్యాదులు వస్తే వెంటనే సంబంధిత ఆర్వోలకు సమాచారం అందించేలా ప్రత్యేక కమ్యూనికేషన్ హ్యాండ్ సెట్స్ కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట కమాండ్ కంట్రోల్ కేంద్రం ఇన్చార్జి మాధురి, ఇతర అధికారులు ఉన్నారు.

ఆత్మకూరు సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



ే, ఎర్రగొండపాలెం, అక్టోబర్ 31:
ఎర్రగొండపాలెం పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ప్రాంతీయ అధ్యక్షులు నరసింహారావు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని విలేకరులు డిమాండ్ చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇంట్లో నిద్రిస్తున్న సుబ్బారెడ్డిపై అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి చేయించిన వారిని కూడా గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడులతో జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ఆందోళనకరమని వారు అన్నారు. జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్వో కి పోలీసు వారికి వినతి పత్రం అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

?24 గంటల్లోనే కేపీహెచ్‌బీ పోలీసుల మెరుపు దాడి: నలుగురు నిందితుల అరెస్ట్.

ప్రతినిధి, కూకట్‌పలినగరంలో రాత్రివేళల్లో ఒంటరిగా తిరిగే వారిని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేస్తున్న దోపిడీ ముఠా ఆటను కేపీహెచ్‌బీ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా కట్టడి చేశారు. విద్యార్థిని బెదిరించి ఆన్‌లైన్ ద్వారా నగదు దోచుకున్న నిందితులను పక్కా సాంకేతిక ఆధారాలతో 24 గంటల వ్యవధిలోనే కటకటాల వెనక్కి నెట్టారు.ఘటన నేపథ్యం:పోలీసుల కథనం ప్రకారం.. డేటా సైన్స్ శిక్షణ కోసం హైదరాబాద్ వచ్చి కేపీహెచ్‌బీలోని డీ-ఫిన్ హాస్టల్‌లో నివాసముంటున్న షేక్ గనీ అనే యువకుడు 28వ తేదీ అర్ధరాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో భోజనం చేసి ద్విచక్ర వాహనంపై తిరిగి హాస్టల్‌కు బయలుదేరాడు. 4వ ఫేజ్‌లోని మలేషియన్ టౌన్‌షిప్ బస్‌స్టాప్ వద్దకు చేరుకోగానే ఆటోలో వచ్చిన నలుగురు వ్యక్తులు అతడిని అడ్డగించారు.

కలుజువ్వలపాడు ఎంపీటీసీ-1 స్థానానికి జక్కుల గురవమ్మ ఏకగ్రీవం

బీసీ ముదిరాజ్ మహిళకు దక్కిన అవకాశం



న్యూస్, తర్లుపాడు,అక్టోబర్ 31:తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు ప్రాదేశిక నియోజకవర్గం-1 ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జక్కుల గురవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ముదిరాజ్ మహిళ అయిన గురవమ్మ ఏకగ్రీవ ఎన్నికతో స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎంపీటీసీగా అవకాశం దక్కడంపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ జక్కుల గురవమ్మకు అభినందనలు తెలిపారు.

సింగూర్ నుంచి మంజీరాకు 0.15 టీఎంసీల నీటి విడుదల

దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



సంగారెడ్డి, అక్టోబర్ 31 : తాగునీటి అవసరాల నిమిత్తం పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రాజెక్టు నుంచి మంజీరా బ్యారేజ్‌కు 0.15 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదల ప్రారంభమైందని పేర్కొన్నారు.మధ్యాహ్నం 1.55 గంటలకు ప్రాజెక్టులోని 4, 6, 7వ గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి, 11,310 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. మొత్తం 0.15 టీఎంసీల నీటిని మంజీరా బ్యారేజ్‌కు విడుదల చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.నీటి విడుదల నేపథ్యంలో ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నదీ పరివాహక ప్రాంతంలోకి వెళ్లకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పట్టభద్రుల మొగ్గుబీఆర్ఎస్ వైపే

ఐదో డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు





హనుమకొండ, అక్టోబర్ 31 పట్టభద్రులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆ పార్టీ ఐదో డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్, మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం ఐదో డివిజన్‌లో పార్టీ నాయకులు పట్టభద్రులను కలిశారు. ఓటరు నమోదుకు సంబంధించిన పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ అభ్యర్థికి పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి కుసుమ లక్ష్మీనారాయణ, సాగర్, సమ్మయ్య, మహేష్, మహేందర్, నిఖిల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
గీసుగొండలో పట్టభద్రుల ఓటరు నమోదుపై సమీక్ష



గీసుగొండ, అక్టోబర్ 31నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గీసుగొండ మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు సమీక్షా సమావేశానికి ఇన్‌చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి ఆయన హాజరయ్యారు.
ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదుపై నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధిపై లేదని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు, శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు చేపట్టలేదని విమర్శించారు.

శ్రీశ్రీశ్రీ 1008 ఉజ్జయిని జగద్గురువుల వారికి లక్షబిల్వార్చన

ఘన స్వాగతానికి సిద్ధమైన వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం

సంగారెడ్డి జిల్లా వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం అధ్యక్షులు సంతోష్ స్వామీ

సంగారెడ్డి అక్టోబర్ 31:- సద్గురు సింహాసన మహా సంస్థాన పీఠం కర్నాటక మరియు మధ్యప్రదేశ్ పీఠాధిపతులు శ్రీమద్ ఉజ్జయిని సద్గురు పీఠాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య భగవత్పాద మహాస్వాముల వారు సంగారెడ్డి జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి.
ఆదివారం రోజున జహీరాబాద్ లో జరగనున్న ఈ లక్షబిల్వార్చన మహోత్సవానికి వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం - సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.
ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ సంతోష్ స్వామి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు పాల్గొననున్నారు.
ఈ కార్యక్రమం లో
పాల్గొననున్న ముఖ్య నాయకులు రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య స్వామి
కోశాధికారి శైలపతి స్వామి
రాష్ట్ర స్థాయి నాయకులు సంగారెడ్డి జిల్లా, అడివయ్య స్వామి స్వామి - కార్యదర్శి.జిల్లా స్థాయి నాయకులు అయ్యప్ప స్వామి - కార్యనిర్వాహక అధ్యక్షులు, శివప్రసాద్ స్వామి - కోశాధికారి, సంతోష్ స్వామి, నాగేష్ స్వామి, రాజు స్వామి, గురు శాంతయ్య స్వామి, నాగేంద్రయ్య స్వామి
ఈ మహోత్సవానికి భక్తులు, వీరశైవ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని జగద్గురువుల ఆశీర్వచనం పొందగలరని సంగారెడ్డి జిల్లా వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంతోష్ స్వామి పాల్గొననున్నారు అని
సంతోష్ స్వామి



అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా
వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం అన్నారు.

తిప్పరోని కుంట బండ్ పనులు త్వరగా ప్రారంభించాలి

హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి - అధికారులతో కలిసి కుంట పరిశీలన



హనుమకొండ, అక్టోబర్ 31 ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్‌లోని తిప్పరోని కుంట చెరువు కట్ట అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్, సాగునీటిపారుదల, సర్వే అధికారులతో కలిసి ఆమె కుంటను పరిశీలించారు.చెరువు కట్ట ప్రారంభం నుంచి చివరి వరకు పరిశీలించిన కలెక్టర్‌కు కుంట విస్తీర్ణం, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కట్టపై ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వివిధ రకాల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.బండ్‌పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రజలు నడక సాగించేందుకు అనువుగా కట్టను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.పరిశీలనలో జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ సంజయ్, సాగునీటిపారుదల శాఖ ఈఈ కిరణ్‌కుమార్, డీఈ మధుసూదన్ రెడ్డి, సర్వేయర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌ను అత్యంత కరువు జిల్లాగా ప్రకటించాలి

కరువు అంచనాలో ప్రభుత్వ తీరుపై ఎంసీపీఐ(యూ) విమర్శ
నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా: పెద్దారపు రమేష్





వరంగల్, అక్టోబర్ 31 కరువు తీవ్రతను ప్రభుత్వం శాస్త్రీయంగా అంచనా వేయకుండా మండలాలను ప్రకటించి జిల్లా ప్రజలకు అన్యాయం చేసిందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. వరంగల్ జిల్లాను అత్యంత కరువు ప్రాంతంగా ప్రకటించి, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ అండర్‌బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, వాటిలో 111 మండలాలను మాత్రమే అత్యంత కరువు మండలాలుగా గుర్తించిందని రమేష్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో కరువు తీవ్రత పెరుగుతున్నట్లు అధికారుల గణాంకాలే చెబుతున్నప్పటికీ, కేవలం ఎనిమిదింటిని మాత్రమే స్వల్ప తీవ్రత కరువు మండలాలుగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసిన రైతులు.. పంటలు ఎండిపోవడం, దిగుబడి తగ్గడంతో పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలు, కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతుండగా, నిత్యావసరాల ధరల పెరుగుదల మరింత భారంగా మారిందన్నారు.
రైతులు, కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకు నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
సమావేశంలో గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మాలోతు సాగర్, నర్ర ప్రతాప్, కుసుంబా బాబురావు, భాషపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తెగి 2మేకలు 1గొర్రెలు మృతి.

50వేల అస్తి నష్టం.



గోవిందరావుపేట, అక్టోబర్31() మండల పరిధి రాఘవపట్నం గ్రామ రహదారి సమీపంలోని కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం కింద మార్త రమేష్ విద్యుత్ మోటార్ సమీపంలో శనివారం కురిసిన గాలివానకు విద్యుత్ తీగ తెగి 2 మేకలు1గొర్రె మృతి చెందడం జరిగింది,మృతి చెందిన మేకల గొర్రె యజమాని మృతి చెందిన మేకలు గొర్రె50వేల ఆస్తులు అష్టకం జరిగినట్లు యజమాని వాసశీ సదానందం తెలిపారు, విషయాన్ని గోవిందరావుపేటవిద్యుత్ శాఖ లైన్మెన్ వేణుకు, గోవిందరావుపేట పశు పశువైద్యాధికారి భగీరతికి తెలియపరచడం జరిగింది మేకల యజమాని సదానందం తెలిపారు,

పెట్రోల్‌పై ఎగుమతి సుంకం రద్దు.. కేంద్రం కీలక నిర్ణయం



ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో.. ఇంధన ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ ఎగుమతులపై విధించే స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీని రద్దు చేసింది. ఈ మేరకు ఇవాళ (శనివారం) ఆర్థిక శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (ఏటీఎఫ్) ఎగుమతులపై మాత్రం ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం పెంచింది. లీటర్ డీజిల్‌పై విధించే ఎగుమతుల సుంకాన్ని రూ. 11.5కు పెంచగా.. లీటర్ ఏటీఎఫ్‌పై రూ. 11కు పెంచింది. తాను జారీ చేసిన ఈ ఆదేశాలు తక్షణమే (అంటే అక్టోబర్ 31 నుంచి) అమలవుతున్నట్టు కేంద్రం ప్రకటించింది.గతంలో లీటర్ పెట్రోల్‌పై ఎగుమతి సుంకం రూ. 2.5 ఉండగా.. ఇప్పుడు దీన్ని కేంద్రం రద్దు చేసింది. లీటర్ డీజిల్‌పై ఎగుమతి సుంకం రూ. 8.5 ఉంటే.. ప్రస్తుతం రూ. 11.5కు పెంచింది. అంటే ఈ సుంకం మూడు రూపాయలు పెరిగింది. అలాగే ఏటీఎఫ్‌పై రూ. 10.5గా ఉన్న ఎక్సైజ్ డ్యూటీ రూ. 11కు పెరిగింది. భారత్‌లో తయారు చేసి ఇతర దేశాలకు పంపించే డీజిల్,ఏటీఎఫ్‌పై ఈ ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు సంక్షోభం ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో గత మార్చి 27న ఇంధన ఎగుమతులపై భారత్ సుంకాలను ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి 15 రోజులకు ఒకసారి ఈ సుంకాలను సవరిస్తూ వస్తోంది.స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ రద్దు చేసినా రిటైల్ మార్కెట్‌లలో పెట్రోల్ ధరలు తగ్గవు. ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర హైదరాబాద్‌లో రూ. 116.15గా ఉంటే.. విజయవాడలో రూ. 117.25గా ఉంది. పెట్రోల్ ఎగుమతి సుంకాన్ని కేంద్రం రద్దు చేయడం వల్ల ఈ ధరల్లో ఎలాంటి మార్పూ ఉండదు.

స్థానిక ఎన్నికల్లో భారీ కుట్రకు జగన్ అండ్ కో ప్లాన్..

బీటెక్ రవి సంచలన ఆరోపణలు

విధ్వంసం సృష్టించి కూటమి ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం..



వైసీపీ వాహనాలు, జగన్ మీడియా లైవ్ వ్యాన్లను వారే దహనం చేసుకునే కుట్రకు పాల్పడుతారని బీటెక్ రవి ఆరోపించారు. ఈ ఎన్నికల్లో విధ్వంసం సృష్టించి కూటమి ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తారని ధ్వజమెత్తారు. పులివెందుల ఆడిటోరియంలో వైసీపీకి సంబంధించిన ఇతర ప్రాంతాల వ్యక్తులు భారీగా చేరుకున్నారని ఆరోపించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేయాలని రవి విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని బీటెక్ రవి విన్నవించారు.

ఇండియా కూటమి మాక్ పార్లమెంట్ ప్రారంభం.. జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం..



న్యూఢిల్లీ, అక్టోబర్ 31: దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్ష ఇండియా కూటమి మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కూటమి నేతలంతా దీనిని ప్రారంభించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ సభాపతి పాత్ర పోషిస్తూ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నారు. దీనికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. అలాగే కూటమి ముఖ్యమంత్రులూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రజా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చర్చ ముగింపులో ప్రసంగించనున్నారు. కాగా, దేశంలో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఓటర్ల పేర్ల తొలగింపు, ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం జరుగుతోందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు నేడు మాక్ పార్లమెంట్‌ను నిర్వహిస్తున్నారు. మరోవైపు, దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ గాంధీ వాస్తవ రాజకీయాల్లో గెలవలేక, తనకు నచ్చిన పార్లమెంట్‌ను తానే ఏర్పాటు చేసుకున్నారని ఎద్దేవా చేసింది.

ఒక్క బిల్డర్ కోసం 4 వేల కుటుంబాలను రోడ్డున పడేస్తారా?.. నార్సింగిలో హరీశ్ రావు




రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగిలో 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు వివాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క బిల్డర్ లబ్ధి కోసమే నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చారని, ఫలితంగా వేలాది మధ్యతరగతి కుటుంబాల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆయన మండిపడ్డారు. నార్సింగిలో పర్యటన సందర్భంగా హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలివే.. 2026లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త గెజిట్‌లో ఎలాంటి ప్రజాప్రయోజనం లేదని, కేవలం ఒకే ఒక్క రాయలసీమ బిల్డర్/రియల్టర్‌కు లాభం చేకూర్చడానికే రోడ్డు మార్గాన్ని మార్చారని హరీశ్ రావు ఆరోపించారు. అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు కలిగి ఉన్న దాదాపు 10 అపార్ట్‌మెంట్లు, 2 వేల ఫ్లాట్లలో నివసిస్తున్న 4 వేల కుటుంబాలకు (సుమారు 5 వేల మంది ప్రజలు) ఈ మార్పు వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

బిగ్ బ్రదర్ ఆఫీసులో ప్రత్యేక ఛాంబర్

సదరు రియల్టర్‌కు "బిగ్ బ్రదర్" కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక ఛాంబర్ కూడా కేటాయించారంటూ హరీశ్ రావు ఆరోపించారు. ప్రత్యామ్నాయ ఖాళీ స్థలాలు, రోడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కావాలనే నివాస సముదాయాల బేస్‌మెంట్ పార్కింగ్‌లు, కమ్యూనిటీ సదుపాయాల గుండా రోడ్డు మార్కింగ్‌లు వేయడంపై మండిపడ్డారు. దసరా పండుగకు ముందు ఇళ్లకు మార్కింగ్‌లు ఇచ్చి ప్రజలను భయాందోళనలకు గురిచేశారని, బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతుందని హరీశ్ రావు స్పష్టం చేశారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని సెవెన్ హిల్స్, వెస్టర్న్ మెడోస్ వంటి పలు అపార్ట్‌మెంట్ల నివాసితులు రోడ్డు విస్తరణ మార్కింగ్‌లపై ఆందోళన వ్యక్తం చేస్తూ తమ గోడును వెళ్లబోసుకోగా, హరీశ్ రావు నేరుగా అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం



ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్ సముద్ర ప్రాంతాల్లోని సుస్పష్టమైన అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా బలపడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు . ఇది ప్రస్తుతానికి శ్రీ విజయపురానికి 330 కి.మీ., నికోబార్‌కు 300 కి.మీ., చెన్నైకి తూర్పు-ఆగ్నేయ దిశలో 1140 కి.మీ. మచిలీపట్నానికి ఆగ్నేయ దిశలో 1200 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైందని వెల్లడించారు ఇది రాబోయే 12 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. తదుపరి 12 గంటల్లో ఇది ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో తుపానుగా బలపడే అవకాశం ఉందన్నారు. సోమవారం సాయంత్రం నాటికి ఆంధ్రప్రదేశ్ తీరం సమీపంలోని పశ్చిమమధ్య బంగాళాఖాతంలోకి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు , కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.

రేపు సాయంత్రం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు, ఎల్లుండి నుంచి 65-85కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలతో పొంగిపొర్లే వాగులు , కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని , లోతట్టు ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజులు వాతావరణ క్రింది విధంగా ఉండనున్నట్లు ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

ఆదివారం (01-11-2026) : కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు ; మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

సోమవారం (02-11-2026) : ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు ; తూర్పుగోదావరి, కోనసీమ, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

మంగళవారం (03-11-2026) : విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు , కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

అండాల అక్రమ సేకరణ కలకలం..

18 మంది యువతులకు విముక్తి



హైదరాబాద్ (ఎల్బీనగర్)

నగరంలో అండాల అక్రమ సేకరణ వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది. బేగంపేటలో ఇటీవల వెలుగుచూసిన ఘటన మరువకముందే సరూర్‌నగర్‌లో మరో ఉదంతం బయటపడింది. తపస్విలాల్ నగర్‌లోని ఓ ఇంట్లో యువతులను నిర్బంధించి అండాల సేకరణకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మంది యువతులను గుర్తించి వారి చెర నుంచి విడిపించారు.బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాలకు చెందిన యువతులను ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లు సమాచారం. అనంతరం వారిని అండాల సేకరణ ప్రక్రియలోకి దింపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఐవీఎఫ్ కేంద్రాలకు సరఫరా?

యువతుల నుంచి సేకరించిన అండాలను నగరంలోని కొన్ని ఐవీఎఫ్ కేంద్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వ్యవహారం వెనుక ఎవరున్నారు? యువతులను తీసుకొచ్చిన వారి వివరాలేమిటి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముఠాలపై నిఘా

నగరంలోని సరూర్‌నగర్, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. యువతులను అక్రమంగా నిర్బంధించి అండాల సేకరణకు పాల్పడుతున్న ముఠాలపై నిఘా పెట్టారు. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

ఆరోగ్యానికి తీవ్ర ముప్పు

చట్టప్రకారం ఒక మహిళ తన జీవితకాలంలో నిర్దేశిత పరిమితికి మించి అండదానం చేయకూడదు. కానీ ఈ మాఫియా కేవలం రూ. 30,000 ఆశ చూపి కొన్ని నెలల వ్యవధిలోనే పదే పదే హార్మోన్ ఇంజెక్షన్లు ఇస్తూ యువతుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది.

ఇలా పరిమితికి మించి హార్మోన్ల ఉద్దీపన చేయడం వల్ల కిడ్నీలు దెబ్బతినడం, పొట్ట వాపు, ఊపిరి ఆడకపోవడం, భవిష్యత్తులో శాశ్వతంగా సంతానలేమి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత ప్రభుత్వ అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఆ=ఎ) చట్టం ప్రకారం అండదానం చేసే మహిళకు వివాహమై, కనీసం ఒక జీవించి ఉన్న బిడ్డ ఉండాలి. వయస్సు 23 నుంచి 35 ఏళ్ల మధ్య మాత్రమే ఉండాలి. ఒక దాత తన జీవితంలో ఒకే ఒక్కసారి మాత్రమే అండదానం చేయడానికి అనుమతి ఉంటుంది.

కమర్షియల్‌గా అండాలను విక్రయించడం పూర్తిగా నేరం. డబ్బుల కోసం ఇలాంటి బ్రోకర్లు, అక్రమ కేంద్రాల ఉచ్చులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో మాత్రమే చట్టబద్ధమైన ప్రక్రియలను ఆశ్రయించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

టాటా సన్స్ లిస్టింగ్ తప్పదా..?



ముంబై: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గురువారం విడుదల చేసిన అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎ?ఫసీ)ల తాజా జాబితాలో టాటా సన్స్ పేరును కొనసాగించింది. అయితే, తన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకునేందుకు టాటా సన్స్ ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుపై ఇది ప్రభావం చూపదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. కంపెనీ అప్లికేషన్ ప్రస్తుతం పరిశీలనలో ఉందని పేర్కొంది. ఎప్పటిలోగా నిర్ణయం తీసుకోనున్న సంగతిని మాత్రం వెల్లడించలేదు. రూ.లక్ష కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉండి, ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి కీలకమైన, కఠిన పర్యవేక్షణ అవసరమైన 17 ఎన్‌బీఎ?ఫసీలు, కోర్ ఇనట?స్టమెంట్ కంపెనీ (సీఐసీ)ల పేర్లను ఆర్‌బీఐ ఈ లిస్ట్‌లో చేర్చింది. మార్చి చివరి నాటికి టాటా సన్స్ ఆస్తుల విలువ రూ.2 లక్షల కోట్ల పైమాటే. టాటా సన్స్ ప్రస్తుతం ఎన్‌బీఎ?ఫసీలోని సీఐసీ విభాగంలో నమోదై ఉంది. టాటా లిస్టెడ్ కంపెనీల్లో మెజారిటీ పెట్టుబడిదారు: రూ.38 లక్షల కోట్లకు పైగా విలువైన అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యం టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీయే టాటా సన్స్. టీసీఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, టాటా పవర్, టైటాన్ వంటి డజనుకు పైగా లిస్టె డ్ టాటా కంపెనీల్లో మెజారిటీ పెట్టుబడిదారు, ప్రమోటర్ టాటా సన్స్. వాటి నుంచి లభించే డివిడెండే కంపెనీకి ప్రధాన ఆదాయం.

పొద్దుపోయాక ఫోన్ చేసి వేధించొద్దు..



రుణాల వసూళ్లకు సంబంధించి భారత రిజర్వ్ బ్యాంకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. రుణగ్రహీతలకు రికవరీ ఏజెంట్స్ వేధింపుల నుంచి రక్షణ కల్పించేలా నూతన మార్గదర్శకాలు జారీ చేసింది.పొద్దుపోయాక ఫోన్ చేసి వేధించొద్దు.. రుణాల వసూళ్లపై ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు రుణాల వసూళ్లకు సంబంధించి భారత రిజర్వ్ బ్యాంకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. రుణగ్రహీతలకు రికవరీ ఏజెంట్స్ వేధింపుల నుంచి రక్షణ కల్పించేలా నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. రికవరీ ఏజెంట్లు, బ్యాంకుల నియమావళికి సంబంధించి పటిష్ఠ నిబంధనలను విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచీ ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని తెలిపింది. లోన్ రికవరీ బాధ్యతను ఇతర సంస్థలకు ఔట్‌సోర్సింగ్ చేసిన సందర్భాల్లో రికవరీ ఏజెంట్ల బాధ్యత రుణదాతలదేనని స్పష్టం చేసింది.

కొత్త మార్గదర్శకాలు ఇవీ..

లోన్ రికవరీ కోసం ఉదయం 8 నుంచి రాత్రి 7 లోపు మాత్రమే రుణగ్రహీతలకు ఏజెంట్స్, బ్యాంకులు ఫోన్ చేయాలి. రుణగ్రహీతల అనుమతి తీసుకున్నాకే నిర్దేశిత వేళలను దాటి కాల్ చేయాలి. మెడికల్ ఎమర్జెన్సీలు, వ్యక్తిగతంగా సున్నితమైన సందర్భాల్లో రుణగ్రహీతలను సంప్రదించకూడదు. రుణగ్రహీతలను బెదిరించడం, దుర్భాషలాడటం చేయకూడదు. బహిరంగంగా పరువు తీసే చర్యలకు దిగకూడదు.

సోషల్ మీడియా దుర్వినియోగానికి అడ్డుకట్ట

లోన్ రికవరీ కోసం యూజర్ల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను దుర్వినియోగపరచకూడదు. యూజర్ల పరువు తీసేలా వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, ఆడియో రికార్డింగులను ఆన్‌లైన్‌లో షేర్ చేయకూడదు. లోన్ రికవరీ కోసం తొలిసారి రుణగ్రహీత ఇంటికి వెళ్లేందుకు కనీసం ఒక రోజు ముందే సమాచారం ఇవ్వాలి. రికవరీ ఏజెంట్ వివరాలను బ్యాంకులు ముందుగానే రుణగ్రహీతకు అందించాలి. రుణగ్రహీతలు సూచించిన ప్రదేశంలో వారిని కలిసేందుకు వీలైనంత వరకూ ప్రయత్నించాలి. ప్రత్యేక ప్రదేశాన్ని రుణగ్రహీత నిర్దేశించకపోయినా లేదా చెప్పిన చోటుకు వస్తానని చెప్పి పలుమార్లు మాటతప్పినా నేరుగా ఇంటికి వెళ్లొచ్చు.



దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

ప్రస్తుతం మెడికవర్ ఇండియా విలువ 1.2 బిలియన్ల యూరోలు. 2017లో ప్రారంభమైన మెడికవర్ హాస్పిటల్.. దేశవ్యాప్తంగా 24 దవాఖానల్లో 4,800 పడకలను నిర్వహిస్తున్నది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ పెట్టుబడులు పెట్టినట్టు, దీంతో మెడికవర్ ఇండియా డాక్టర్లు, ఉద్యోగులకు మరింత లాభదాయకంగా ఉంటుందని కేకేఆర్ ఇండియా హెడ్ అక్షయ్ తన్నా తెలిపా రు. మెడికవర్ ఇండియాలో 80 క్లినికల్ స్పెషాల్టీలు, 1,900 మంది డాక్టర్లు, అడ్వాన్స్‌డ్ క్లినికల్ మౌలిక సదుపాయాల టెక్నాలజీ ఉన్నది. దేశీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు దీర్ఘకాలిక అభివృద్ధిపై తమకున్న నమ్మకానికి ఈ పెట్టుబడులు నిదర్శనమన్నారు.

తలనొప్పి సమస్య అసలు ఎందుకు వస్తుంది..

ఆయుర్వేదంలో ఎలాంటి చిట్కాలు ఉన్నాయి..?



తలనొప్పి చాలా మందిని తరచూ ఇబ్బంది పెట్టే సాధారణ ఆరోగ్య సమస్య. ఇంట్లో ఉన్నా, కార్యాలయంలో ఉన్నా లేదా ప్రయాణంలో ఉన్నా తలనొప్పి రోజువారీ పనులపై ప్రభావం చూపుతుంది. చాలామంది ఒక కప్పు కాఫీ తాగడం లేదా కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడం ద్వారా తలనొప్పి తగ్గిపోతుందని భావిస్తారు. అయితే ప్రతిసారి అలా జరగదు. ఆయుర్వేదంలో తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు కొన్ని సహజమైన ఆహారాలు, ఇంటి చిట్కాలు ఉన్నాయి. ఆయుర్వేదం ప్రకారం తలకు సున్నితంగా మసాజ్ చేయడం తలనొప్పి తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా శరీరంలో నీటి కొరత (డీహైడ్రేషన్) వల్ల వచ్చే పిత్త సంబంధిత తలనొప్పుల్లో తరచూ నీరు లేదా ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవడం మంచిదని సూచిస్తోంది. అలాగే జలుబు, దగ్గు కారణంగా ముక్కు మూసుకుపోయి తలనొప్పి వస్తే, ఆయుర్వేద మూలికల నూనె లేదా నెయ్యిని ముక్కు రంధ్రాలలో వేయడం ద్వారా ఉపశమనం లభిస్తుంది.

బ్రాహ్మి, చందనం..

బ్రాహ్మి తలనొప్పిని తగ్గించడంలో ఉపయోగపడే ముఖ్యమైన ఆయుర్వేద మూలికగా చెప్పవచ్చు. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడంతోపాటు ఒత్తిడి, మానసిక ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రాహ్మి నూనెతో తలకు మసాజ్ చేయడం లేదా బ్రాహ్మి, నెయ్యి చుక్కలను ముక్కులో వేయడం వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంటుంది. చందనం కూడా తలనొప్పికి ఉపయోగించే సంప్రదాయ చికిత్సల్లో ఒకటి. అర టీస్పూన్ చందనం పొడిలో కొద్దిగా నీరు కలిపి పేస్ట్ లా తయారుచేసి నుదుటిపై రాసి సుమారు 20 నిమిషాలు ఉంచితే చల్లదనాన్ని అందించి తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. తగర్ అనే ఔషధ మూలికను కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తారు. ఈ మూలికతో తయారైన ఔషధ నూనెతో మసాజ్ చేయడం లేదా టీ రూపంలో తీసుకోవడం వల్ల కొంత ఉపశమనం పొందవచ్చు.

చిన్న యాలకులు, రాక్ సాల్ట్..

చిన్న యాలకులను నమలడం కూడా కొన్ని రకాల తలనొప్పులను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అలాగే సాధారణ ఉప్పుకు బదులుగా రాక్ సాల్ట్ వాడడం కొందరికి ప్రయోజనకరంగా ఉంటుంది. గోరువెచ్చని నీటిలో చిటికెడు రాక్ సాల్ట్ కలిపి తాగడం కూడా కొన్ని రకాల తలనొప్పులకు ఉపశమనం కలిగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం తలనొప్పిని వాత, పిత్త, కఫ అనే మూడు రకాలుగా వర్గీకరిస్తారు. ఏ రకమైన తలనొప్పో గుర్తిస్తే దానికి తగిన చికిత్సను ఎంచుకోవడం సులభమవుతుంది.




గుండె ఆరోగ్యానికి అండ.. ద్రాక్ష..

ద్రాక్ష పండ్లను పండ్ల రాణిగా పిలుస్తారు. రుచికరమైన తీపి, స్వల్ప పులుపు కలిగిన ఈ పండ్లు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా పచ్చ, ఎరుపు, నీలం, ఊదా, నలుపు వంటి వివిధ రంగుల్లో లభించే ద్రాక్షను ఎక్కువగా వైన్ తయారీలో ఉపయోగిస్తారు. మిగిలిన వాటిని నేరుగా పండ్లుగా లేదా ఎండు ద్రాక్ష తయారీలో వినియోగిస్తారు. ఏదాది పొడవునా మార్కెట్లో లభించే ఈ పండ్లు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ద్రాక్షలో కెరోటినాయిడ్లు, పాలీఫినాల్స్ వంటి అనేక రకాల ఫైటోన్యూట్రియెంట్లు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాలనుంచి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని పరిశోధనల ప్రకారం ఇవి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడతాయని తేలింది. ముఖ్యంగా ద్రాక్షలో ఉండే రెస్వెరాట్రోల్ అనే పాలీఫినాల్ రక్తనాళాలను విస్తరింపజేసి రక్తప్రసరణను మెరుగుపరచడంలో, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ద్రాక్ష గింజలు, తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు అత్యధికంగా ఉంటాయని పరిశోధనలు వెల్లడించాయి.

గుండె ఆరోగ్యానికి..

ద్రాక్షలోని రెస్వెరాట్రోల్ చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించడానికి తోడ్పడటంతోపాటు కొన్ని చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం బెంజాయిల్ పెరాక్సైడ్ అనే సాధారణ మొటిమల మందుతో కలిపి ఉపయోగించినప్పుడు రెస్వెరాట్రోల్ మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాపై ప్రభావవంతంగా పనిచేసినట్లు గుర్తించారు. 100 గ్రాముల ద్రాక్షలో సుమారు 191 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. పొటాషియం అధికంగా తీసుకోవడం, సోడియం వినియోగాన్ని తగ్గించడం వల్ల రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది.

గోర్లలో ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..



ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం చాలా ముఖ్యం. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించడం, శుభ్రంగా ఉంచడం ద్వారా అనేక ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చు. అదే సమయంలో గోర్లలో కనిపించే చిన్నచిన్న మార్పులు కూడా శరీరంలోని అంతర్గత ఆరోగ్య పరిస్థితిని సూచించే అవకాశం ఉంటుంది. పాలిపోయినట్లు తెల్లగా ఉంటే.. గోర్లు పాలిపోయినట్లు లేదా తెల్లగా కనిపిస్తే అది రక్తహీనత (అనీమియా), పోషకాహార లోపం లేదా కాలేయానికి సంబంధించిన సమస్యలకు సంకేతంగా ఉంటుంది. ఈ లక్షణం ఎక్కువకాలం కొనసాగితే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. గోర్లు ఎక్కువ భాగం తెల్లగా ఉండి, అంచులు మాత్రం ముదురు రంగులో కనిపిస్తే అది కొన్ని కాలేయ వ్యాధులతో సంబంధం కలిగి ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. గోర్లు పసుపు రంగులోకి మారడం వెనుక అత్యంత సాధారణ కారణం ఫంగల్ ఇన్‌ఫెక్షన్. ఇన్‌ఫెక్షన్ తీవ్రత పెరిగే కొద్దీ గోరు మందంగా మారడం,గోరు పెళుసుగా మారి ముక్కలుగా విరిగిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

గమనిస్తే కొన్ని వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. అయితే గోళ్లలో మార్పులు కనిపించాయంటే తప్పనిసరిగా తీవ్రమైన వ్యాధే ఉందని అర్థం కాదు. కానీ అవి ఎక్కువకాలం కొనసాగితే వైద్యులను సంప్రదించడం మంచిది. గోర్లు శుభ్రంగా, గోర్లు మన శరీర ఆరోగ్యానికి అద్దంలా పనిచేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గోర్ల రంగు, ఆకారం లేదా వాటి ఉపరితలంలో కనిపించే మార్పులు కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతాలుగా ఉంటాయి. గోర్లలో కనిపించే అసాధారణ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా గమనిస్తే కొన్ని వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది.

గోర్లు మన శరీర ఆరోగ్యానికి అద్దంలా పనిచేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గోర్ల రంగు, ఆకారం లేదా వాటి ఉపరితలంలో కనిపించే మార్పులు కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతాలుగా ఉంటాయి. గోర్లలో కనిపించే అసాధారణ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా

‘కింగ్’ ఓవర్సీస్ హక్కులు రూ.175 కోట్లు..

భారతీయ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డు!



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం ‘కింగ్’పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘వార్’, ‘పఠాన్’ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన సిద్ధార్థ్ ఆనంద్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ వెండితెరకు కథానాయికగా పరిచయం కానుండటం మరో ప్రత్యేకత. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓవర్సీస్ హక్కుల ఒప్పందం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ సినీ వార్తా సంస్థ పింక్‌విల్లా ప్రత్యేక కథనం ప్రకారం.. ‘కింగ్’ విదేశీ పంపిణీ హక్కులను ఫార్స్ ఫిల్మ్స్ ఏకంగా రూ.175 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

భారతీయ సినిమా చరిత్రలో విదేశీ హక్కుల కోసం ఇంత భారీ మొత్తం చెల్లించడం ఇదే తొలిసారి అని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ ఒప్పందం కనీస హామీ (మినిమమ్ గ్యారెంటీ) పద్ధతిలో జరిగినట్లు కథనం పేర్కొంది. సాధారణంగా సినిమా విడుదలకు ముందే పంపిణీదారులు నిర్మాతలకు ఒక నిర్దిష్ట మొత్తాన్ని చెల్లించి హక్కులు కొనుగోలు చేస్తారు. సినిమా వసూళ్లు ఎలా ఉన్నా ఒప్పందంలో పేర్కొన్న కనీస మొత్తాన్ని నిర్మాతలకు అందించే విధానాన్నే కనీస హామీ ఒప్పందంగా పరిగణిస్తారు. బాలీవుడ్ సినిమాల విషయంలో ఇలాంటి భారీ మొత్తంతో ఒప్పందం జరగడం చాలా అరుదు. ఇప్పటివరకు ఏ భారతీయ సినిమాకూ కనీస హామీ ప్రాతిపదికన రూ.100 కోట్లకు మించి విదేశీ హక్కుల ఒప్పందం కుదరలేదని ఈ నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ‘కింగ్’ కోసం రూ.175 కోట్ల ఒప్పందం కుదిరిందన్న వార్త ఆసక్తిని పెంచుతోంది.

మొదట ఈ సినిమాను విదేశాల్లో యశ్ రాజ్ ఫిల్మ్స్ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే తాజాగా పంపిణీ హక్కుల ఒప్పందం ఫార్స్ ఫిల్మ్స్ చేతికి మారినట్లు తెలుస్తోంది. ఈ భారీ ఒప్పందం నిజమైతే విదేశీ మార్కెట్‌లో షారుఖ్ ఖాన్‌కు ఉన్న క్రేజ్‌కు ఇది మరో నిదర్శనంగా నిలవనుంది.

సినిమా న్యూస్

వెకేషన్ మూడ్‌లో ప్రగ్యా జైస్వాల్..

అదిరిపోయిన అవుట్‌డోర్ ఫొటోషూట్!



రాజకు మారి శూర్పణఖ

నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం ‘రామాయణ’ ఫ్రాంచైజీలోని తొలిభాగం నవంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న ఈ పౌరాణిక ఇతిహాసం కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దాదాపుగా నాలుగు వేల కోట్ల నిర్మాణ వ్యయంతో నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలో రావణుడిగా కన్నడ అగ్ర హీరో యశ్ నటిస్తుండగా, మండోదరిగా కాజల్ అగర్వాల్, హనుమంతుడిగా సన్నిడియోల్, శూర్పణఖ పాత్రను రకుల్ ప్రీత్‌సింగ్ పోషిస్తున్న విషయం తెలిసిందే.



సన్నీ లియోన్ సూపర్ మామ్ స్టంట్!

సన్నీ లియోన్ సూపర్ మామ్ స్టంట్! గ్లామర్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి సన్నీ లియోన్ తెరపై ఎంత బోల్డ్‌గా గ్లామరస్‌గా కనిపిస్తారో? నిజ జీవితంలో మాత్రం అంకితభావం గల మంచి తల్లి. పిల్లల పట్ల సన్ని చూపించే ప్రేమ, వారి సంతోషం కోసం చేసే ప్రయత్నాలు ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. తాజాగా హలోవీన్ పండుగను పురస్కరించుకుని సన్నీ లియోన్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలకు సంబంధించిన ఆసక్తికర విశేషాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా ప్రముఖులు పెద్ద పెద్ద క్లబ్‌లలో లేదా కాస్టీ హోటళ్లలో పార్టీలు చేసుకోవడానికి ఇష్టపడతారు. కానీ సన్నీ లియోన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఆలోచించారు. ూశ్రీంశీ =ముఎ – ఎన్టీఆర్ డ్రాగన్.. నీల్ పాత ఫార్ములా మారుతోందా? తాజా ఇంటర్వ్యూలో సన్నీ లియోన్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ పిల్లలతో కలిసి ఇంటివద్దే పండుగలను జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ ఏడాది హలోవీన్ సందర్భంగా పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక స్కేర్‌ఫెస్ట్ పార్టీని హోస్ట్ చేసినట్లు వెల్లడించారు. పిల్లలని భయపెట్టే దెయ్యాల వేషాలు.. భయానక వాతావరణం.. విచిత్రమైన మాస్క్‌లు ..ప్రత్యేకమైన డెకరేషన్‌తో ఇల్లును ఒక హంటెడ్ హౌస్‌లా మార్చేసినట్లు సంతోషంగా పంచుకున్నారు. ూశ్రీంశీ =ముఎ – ××ఖీూ 2026 విజేతలు వీరే.. అత్యధిక అవార్డులతో ‘ధురంధర్’ సెన్సేషన్! ూఎజవతీఅంవఎవత్ ముఖ్యంగా ఈ వేడుకల కోసం తన పిల్లలతో కలిసి కూర్చుని స్వయంగా కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం.. ఇంటిని అలంకరించడం వంటి పనులలో సన్ని ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారట. సెలబ్రిటీ హోదాను పక్కన పెట్టి సాధారణ తల్లిలా ముగ్గురు పిల్లలు నిషా కౌర్,



అషర్, నోవా లతో కలిసి చేసిన హలోవీన్ హంగామా ఎంతో మధురమైన అనుభూతిని మిగిల్చిందని తెలిపారు. పిల్లల ముఖంలో చిరునవ్వు చూడటం కంటే తనకు ఏదీ ఎక్కువ కాదని.. పండుగలు కేవలం ఎంజాయ్ చేయడానికి మాత్రమే కాకుండా పిల్లలతో గడిపే అరుదైన క్షణాలని అభివర్ణించారు. ూశ్రీంశీ =ముఎ – అల్ట్రా వయొలెన్స్.. ఇంట్రెస్ట్ లేదు బాస్ బిజీ షెడ్యూల్స్ మధ్య షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా? మాతృత్వానికి ..కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే సన్నీ లియోన్ తీరు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. గ్లామరస్ స్టార్‌గా కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తూనే.. మరోవైపు చక్కటి కుటుంబ జీవితాన్ని నిర్వహిస్తున్న తీరు సన్ని వ్యక్తిత్వంలోని మరో కోణాన్ని ఆవిష్కరిస్తోంది. పిల్లల ఆనందం కోసం ఇంట్లోనే అద్భుతమైన స్కేర్‌ఫెస్ట్ పార్టీని నిర్వహించి సన్నీ లియోన్ మరోసారి సూపర్ మామ్ అని నిరూపించుకున్నారు.

ఎన్టీఆర్ డ్రాగన్..

నీల్ పాత ఫార్ములా మారుతోందా?



ఎన్టీఆర్ డ్రాగన్.. నీల్ పాత ఫార్ములా మారుతోందా? ప్రశాంత్ నీల్ సినిమా అంటే ప్రేక్షకులకు కొన్ని అంచనాలు ఉంటాయి. హీరోను భారీగా చూపించడం, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్స్, థియేటర్ దద్దరిల్లే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. ఇవన్నీ ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. కేజీఎఫ్‌తో మొదలైన ఈ స్టైల్ సలార్‌లోనూ కొనసాగింది. ఇప్పుడు ఎన్టీఆర్‌తో చేస్తున్న డ్రాగన్ విషయంలో మాత్రం నీల్ ఏమైనా మార్పులు చేస్తున్నారా అనే సందేహం కలుగుతోంది. అందుకు కారణం ఈ సినిమా సంగీతం విషయంలో వినిపిస్తున్న ఓ కొత్త టాక్ వైరల్ అవుతోంది. అవార్డులతో ‘ధురంధర్’ సెన్సేషన్! డ్రాగన్‌కు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్, సలార్ సినిమాల్లో నీల్ చూపించిన హీరోయిజానికి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎంతగా ఉపయోగపడిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి కాంబినేషన్‌లోకి ఇప్పుడు మరో సంగీత దర్శకుడు శశ్వత్ సచ్‌దేవ్ పేరు వినిపిస్తోంది. ధురంధర్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న శశ్వత్ కూడా డ్రాగన్ కోసం పనిచేయబోతున్నారనే ప్రచారం మొదలైంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు.కేవలం సన్నివేశానికి తోడుగా ఉండదు. హీరో ఎంట్రీ నుంచి యాక్షన్ ఎపిసోడ్స్ వరకు చాలా చోట్ల బ్యాక్‌గ్రౌండ్ స్కోరే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.